# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సామగ్రిని బస్సులో తీసుకెళ్తున్న అధికారులు

- 802 పోలింగ్ కేంద్రాలకు 87 రూట్ల వారీగా సామగ్రి అందజేత
- పంపిణీ కేంద్రాల నుంచి భద్రతా దళాలతో తరలిన సిబ్బంది
- కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు
- 595 కేంద్రాల్లో సీసీ కెమెరాలు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నుంచి నేరుగా పర్యవేక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో 802 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ లలో ఎన్నికల ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు అనంతరం కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 802 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. 802 పోలింగ్ స్టేషన్‌లకు 87 రూట్‌లు నియోజకవర్గాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని సామగ్రి , ఈవీఎం లు తీసుకొని కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ల వారీగా పంపించారు. ఉదయా న్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. 595 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 194 పోలింగ్ కేంద్రాల్లో, అచ్చంపేట 199 పోలింగ్ కేంద్రాల్లో, కొల్లాపూర్ 202 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

జిల్లావ్యాప్తంగా 449 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 168, అచ్చంపేటలో 145, కొల్లాపూర్ లో 136 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.

**కౌంటింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు:**

డిసెంబర్ 3వ తేదీ కౌంటింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రేపటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా ప్రజలను కోరారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎలక్షన్ అబ్జర్వర్లు మిథిలేష్ మిశ్రా, భేరారామ్‌చౌదరి, సతీష్‌కుమార్‌ల పర్యవేక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారి కుమార్‌దీపక్, అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఇతర ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు పోలింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బస్సుల్లో కేంద్రాలకు వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

వీవీపాట్లతో వెళ్తున్న పోలింగ్ స్టేషన్లకు వెళ్తున్న సిబ్బంది

## జిల్లాలో 5,085 పోస్టల్ బ్యాలెట్ వినియోగం

నాగర్‌కర్నూల్, నవంబర్ 29: నాగర్‌కర్నూల్ జిల్లాలో బుధవారం వరకు 5085 పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. 6,500 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకోగా బుధవారం 29వ తేదీ నాటికి 5085 మంది ఎన్నికల సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలతో పాటు రాష్ట్రంలోని 48 నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నట్లు తెలిపారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

బిజినేపల్లిలో పోలింగ్ కేంద్రం

బిజినేపల్లి, నవంబర్ 29 : మండలంలోని ఆయా గ్రామాల్లో నేడు నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేశామని తాసీల్దార్ శ్రీరాములు తెలిపారు. ప్రధానంగా పోలింగ్ బూత్‌లలో కరెంటు, తాగునీరు, ఇతర ఎన్నికల కోసం కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పురుషులు 28,898 మహిళలు 28,444, మొత్తం 57,342 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 35 గ్రామపంచాయతీలలో 63 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఎన్నికలకు వచ్చే వారి కోసం అన్ని వసతులను పూర్తి చేసినట్లు తెలిపారు.

## తిమ్మాజిపేటలో ..

తిమ్మాజిపేట,నవంబర్ 29 : పోలింగ్ అంతా సిద్ధమైంది. గురువారం అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలోని ఇప్పలపల్లిలో నియోజకవర్గానికి సంబంధించి మొదటి ఓటుపడనుంది. మొదటిబూత్ ఈ గ్రామంలో ఉన్నది. మొత్తం రెండు బూత్‌లు ఉన్న ఈ గ్రామంలో మొత్తం 1484 ఓటర్లు ఉన్నారు.స్థానిక యుపీఎస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొదటి బూత్‌లో 778,రెండవ బూత్‌లో 706 ఓట్లు ఉన్నాయి.దీంతో సాంకేతికంగా ఈ గ్రామంలోని మొదటి బూత్‌లో తొలిఓటు నమోదు కానుంది.కాగా మండలంలో మొత్తం

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా. Keemya thanda Village కి చెందిన Islavath Krushna S/o Islavath Bikya, aged 23 years, Occ: Agriculture R/o Keemya thanda Village, Gangaram, Bijine pally Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**

H.No.1-117, RCC plinth area 364 Sq.fts., and along with open place total extent 420 Sq.Yards, situated within the limits of Keemya thanda village, Bijinepally Mandal, Nagarkurnool Dist. **Bounded by: East:** Road, **West:** House of Rathlavath Pandu & open place of Rathlavath Ramesh, **North:** House of Islavath Peeru, **South:** House of Islavath Baddi

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

# జిల్లాలో 144 సెక్షన్ అమలు

- 5మందికంటే ఎక్కువ గుమిగూడితే చట్టరీత్యా చర్యలు
- డబ్బు, మద్యం, ఉచిత కానుకలు పంపిణీ చేయొద్దు
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, నవంబర్ 29: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. గురువారం పోలింగ్ సందర్భంగా జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటర్లకు పత్రికా ముఖంగా పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రజలు గుంపులు గుంపులుగా 5 మంది కంటే ఎక్కువ ఉంటే వారి పైన చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురు చేస్తే వారి పైన చట్ట రీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లైతే వారి పైన కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ఉచిత రవాణా నిషేధించడం జరిగిందని, ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కి 48 గంటల ముందు రాజకీయ పార్టీలు ఉద్దేశంతో కూడిన సందేశాలు, ఆడియో మెసేజ్‌లు సోషల్ మీడియా ద్వారా పంపేవారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయి. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల అవతల మీ వాహనాలను పార్క్ చేయవలెను. వికలాంగులకు వీల్‌చైర్ మాత్రమే అనుమతిచబడుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి నిషేధమని, ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర పోలీస్ వారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. రాత్రి వేళలో అనవసరంగా గుంపులుగా తిరిగినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఓటింగ్ రోజు ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712657709కు కానీ, డయల్ 100కి కాల్ చేయవచ్చన్నారు.

## ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

తాడూరు, నవంబర్ 29 : మండలంలో ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల అధికారులు గ్రామానికి చేరుకున్నారు. గురువారం జరుగనున్న పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎంలను పోలింగ్ బూత్‌ల వద్దకు చేర్చుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రజలు ప్రశాంతంగా ఓటు వేసుకునేలా ఎన్నికల అధికారులు అన్ని చర్యలు తీసుకొని పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వేయాలని అధికారులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794